జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు భేష్

దర్శి: జగనన్న ఆరోగ్య సురక్షలో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారని నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు అన్నారు. స్థానిక రెండో సచివాలయం పరిధిలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి ప్రారంభించారు. డాక్టర్ యాతం సురేఖ ఆధ్వర్యంలో వైద్యులు సక్రూనాయక్, సీ వాణి, పీ శివరామ్, వైద్య సిబ్బంది కలిసి 652 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 28 మందిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, కౌన్సిలర్లు మేడం మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, జగన్నాథం మోహన్‌బాబు, తుళ్లూరి బాబూరావు, గోపు ఎర్రయ్య, రాజేశ్, ఎదురు శ్రీనివాసరెడ్డి, యాతం రమణారెడ్డి, గంజి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గిద్దలూరు: మాట్లాడుతున్న చైర్మన్ వెంకట సుబ్బయ్య



దర్శిలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వెంకటరెడ్డి

గిద్దలూరు రూరల్: ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని నగర పంచాయతీ చైర్మన్ పాములపాటి వెంకట సుబ్బయ్య అన్నారు. శనివారం రాచర్ల రోడ్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వాళ్ల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నారన్నారు. స్పెషలిస్టు వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన వారికి రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. వైస్ చైర్మన్ ఆర్డీ రామకృష్ణ, కమిషనర్ రామకృష్ణయ్య, వైద్యసిబ్బం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లలచెరువును అభివృద్ధి పథంలో నడిపించాలి

● మంత్రి ఆదిమూలపు సురేష్

పుల్లలచెరువు: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సహకారంతో పుల్లలచెరువు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం పుల్లలచెరువు మండల నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన లాజర్ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయగా ఉపాధ్యక్షుడు వెంకటయ్యను జిల్లా అధికారులు ఇన్‌చార్జి ఎంపీపీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన శనివారం మంత్రి సురేష్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఎంపీపీ వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. వైఎస్సార్ సీపీ కన్వీనర్లు సుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి, వైపాలెం ఎంపీపీ కిరణ్‌గౌడ్, పుల్లలచెరువు, వైపాలెం జెడ్పీటీసీలు వాగ్యానాయక్, విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, జిల్లా బీసీ సెల్‌కార్యదర్శి పిచ్చయ్య పాల్గొన్నారు.



ఎంపీపీ వెంకటయ్యను సన్మానిస్తున్న మంత్రి సురేష్, పక్కన వైఎస్సార్ సీపీ నాయకులు

వివాహ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి సురేష్

పుల్లలచెరువు: వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాములు కుమారుడు ప్రవీణ్‌కుమార్ వివాహ రిసెప్షన్‌కు శనివారం రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈయన వెంట పుల్లలచెరువు, వైపాలెం కన్వీనర్లు రెంటపల్లి సుబ్బారెడ్డి, ఓబుల్‌రెడ్డి, ఎంపీపీలు కె.వెంకటయ్య, కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీలు వాగ్యానాయక్, విజయ్‌కుమార్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పిచ్చయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి సురేష్

సంక్షిప్తంగా

రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా

మార్కాపురం టౌన్: మార్కాపురం డివిజన్‌లో రైతులకు 9 గంటల విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు పలు రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సాంకేతిక లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీవీ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను నిర్ణీత సమయంలోనే మారుస్తూ విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.

సీఎంను విమర్శిస్తున్న వారే సైకోలు

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శిస్తున్న ప్రతిపక్షాల నాయకులే పెద్ద సైకోలని వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మొహిద్దీన్ శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైకోలే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటారని, ప్రతిపక్షాల తీరు చూస్తే వారే సైకోలనే అభిప్రాయానికి ప్రజలు వచ్చారన్నారు.

గ్రామాలకు చెత్త బుట్టల పంపిణీ

బేస్తవారిపేట: మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో 17,770 చెత్త బుట్టలు మంజూరయ్యాయి. ఎంపీడీఓ సావిత్రి, ఈఓపీఆర్డీ రామాంజనేయులు శనివారం సచివాలయ పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. తడి, పొడి చెత్తలకు వేర్వేరుగా ప్రభుత్వం అందజేసిన చెత్తబుట్టల్లో చెత్తను వేసే విధంగా గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో సక్రమంగా పారిశుధ్యం పనులు నిర్వహించాలని సూచించారు.

మహిళ మిస్సింగ్‌పై కేసు

మార్కాపురం రూరల్: మహిళ మిస్సింగ్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మార్కాపురం రూరల్ ఎస్‌ఐ వెంకటేశ్వరనాయక్ తెలిపారు. మండలంలోని గొట్టిపడియ గ్రామానికి చెందిన ఎస్.లక్ష్మి (24) శుక్రవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదని భర్త వెంకట నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ఆర్జేడీ

కంభం: మండలంలోని తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ విద్యా ప్రాంతీయ సంచాలకులు వీవీ సుబ్బారావు, ఆర్ఐఓ సైమన్ విక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాడు-నేడు పనుల పురోగతిని పరిశీలించి తగు సూచనలు చేశారు. కళాశాలలోని వివిధ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

బేస్తవారిపేట: వ్యవసాయ శాఖ సిబ్బంది, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రైతులకు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని సలకలవీడులో మార్కాపురం, గిద్దలూరు సబ్ డివిజన్ పరిధి ఏఓలు, వీఏఏ, వీఎస్ఏ, వీహెచ్ఏ, ఎంపీఈఓలకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించడంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. వర్షాలు మొదలైతే రబీ పంటలు సాగు చేస్తారని, ముందస్తుగా విత్తన శుద్ధిపై అవగాహన కల్పించాలని సూచించారు. దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్‌వీవీఎస్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో సాంకేతిక సలహాలు ఇవ్వాలని, సాగులో మెళకువలు అందించడంతో అధిక దిగుబడులు వస్తాయన్నారు. శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ శనగ, మినుము పంటల్లో నూతన వంగడాలపై అవగాహన కల్పించారు. కీటక విభాగం శాస్త్రవేత్త జాహ్నవి, ఉద్యానవన విభాగం శాస్త్రవేత్త ఎం.శివ పంటల్లో వచ్చే తెగుళ్లు, నివారణ, మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ ఏడీఏలు, ఏఓలు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన డైరెక్టర్

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడు శాఖా గ్రంథాలయాన్ని రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎంఆర్ ప్రసన్నకుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, గేట్ రిజిస్టర్, న్యూస్ పేపర్లు, పుస్తకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ సేవలను వినియోగించుకొనేలా విద్యార్థులు, పాఠకులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు అట్టలు, పెన్నులు పంపిణీ

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు కంది ప్రమీలారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్సీ, బీసీ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 185 మంది విద్యార్థులకు పెన్నులు, పరీక్ష అట్టలు, బిస్కెట్లు అందించారు.